క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి ఆర్థికసాయం



వాల్మీకి ఆలయానికి విరాళం అందిస్తున్న యర్రా భాస్కర్

పుట్టపర్తి అర్బన్: ప్రముఖ పారిశ్రామిక వేత్త, వైఎస్సార్‌సీపీ నేత యర్రా భాస్కర్ మండలంలో నిర్మితమవుతున్న పలు ఆలయాలకు ఆర్థికసాయం అందజేశారు. పెడపల్లిలో నిర్మిస్తున్న వాల్మీకి ఆలయానికి రూ.1 లక్ష చెక్కును శనివారం వాల్మీకులు అక్కులప్ప, లక్ష్మీనారాయణ, కేశవ, సుబ్బరాయుడు, పూర్ణా, నరసింహులుకు చెక్కును అందజేశారు. అలాగే గువ్వలగుట్టపల్లిలో పోతులప్పస్వామి ఆలయ నిర్మాణానికి రూ.1 లక్ష ఇస్తానని హామీ ఇచ్చారు. గ్రామానికి వెళ్లి ఆలయంలో పూజలు నిర్వహించిన యర్రా భాస్కర్‌ను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ మల్లికార్జున, నారాయణరెడ్డి, చంద్రాయుడు, నరసింహుడు, రామక్రిష్ణ, రామాంజి, కిష్టప్ప తదితరులు ఉన్నారు.

వాల్మీకి విగ్రహ ప్రతిష్ట



పూజల్లో పాల్గొన్న వాల్మీకి నాయకులు

బత్తలపల్లి: మండల పరిధిలోని రాఘవంపల్లి గ్రామంలో శనివారం వాల్మీకి విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించారు. వేదపండితులు ధనుంజయశర్మ ఆధ్వర్యంలో వివిధ పూజా కార్యక్రమాలు చేపట్టారు. జిల్లాలోని నలుమూలల నుంచి వాల్మీకి సోదరులు తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు బోయ సాంబ, లింగారెడ్డిపల్లి ఈశ్వరయ్య, అప్పరాచెరువు ఈశ్వరయ్య, బత్తలపల్లి సాకే గోపాల్, కొండారుపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



బండ్లపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

కొత్తచెరువు: రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి బావమరిది రాఘవరెడ్డి ప్రజలను కోరారు. శనివారం విరుపాపురం, బండ్లపల్లి, వన్నూరపల్లి, అప్పలవాండ్లపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కొనసాగాలంటే తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిగా, దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. మండల కన్వీనర్ నారేపల్లి జగన్‌మోహన్‌రెడ్డి, మండల పరిశీలకుడు ఆవుటాల రమణారెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు మహబుబ్‌బాషా, మాజీ సర్పంచ్‌లు నంజిరెడ్డి, బ్యాళ్ల రామచంద్ర, సింగిల్‌విండో అధ్యక్షుడు తిప్పారెడ్డి, నాయకులు మున్వర్‌బాషా, రూప్లానాయక్, రాజారెడ్డి, యోగానందరెడ్డి, రామసుబ్బయ్య, వేమూరి సూరి, గోవిందరెడ్డి, రామసుబ్బారెడ్డి, చెక్కిరప్ప, వినోద్, మనోహర డీలర్లు రమణారెడ్డి, రామచంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో గిరిజన బాలిక ప్రతిభ



సాయిలిఖిత

ఓడీచెరువు: మారుమూల తాండాలో జన్మించిన మూడే సాయి లిఖిత ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటింది. తిప్పేపల్లి తండాలో రైతుకూలీ బాలునాయక్, అంగన్‌వాడీ కార్యకర్త యశోదమ్మల పుత్రిక సాయిలిఖిత ఇంటర్‌లో 981 మార్కులు సాధించింది. ఈమె కర్నూలు జిల్లా బనవాసిలోని ఏపీ ఆర్‌జేసీలో ఇంటర్ చదివింది. ఉత్తమ ఫలితాలు సాధించడంతో విద్యార్థినిని తల్లిదండ్రులు, తండావాసులు అభినందించారు.

33వ వార్డులో ఎన్నికల ప్రచారం



నా మొదటి ఓటు జగనన్న కోసం అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న యువకులు

కదిరి టౌన్: ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ ముక్బూల్ అహ్మద్ తనయుడు బీఎస్ అఖిల్ ఆధ్వర్యంలో శనివారం 33వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వార్డులోని ప్రతి గడపకూ వెళ్లి ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో కౌన్సలర్ దాదాపీర్, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, నాయకులు ఇర్ఫాన్, ఇస్మాయిల్, ఖలీద్, నవీన్, షకీల్, అల్తాఫ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగనే మా ధైర్యం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి
- 11, 30వ వార్డుల్లో 105 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



ఎమ్మెల్యే కేతిరెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న కౌన్సిలర్లు, నాయకులు

ధర్మవరం అర్బన్: ప్రతి ఒక్కరూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి మా ధైర్యం అని చెప్పండి.. మా ఇంట్లో బాగలేకపోతే జగన్ ఆదుకున్నారు. వలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి సంక్షేమ పథకాలు అందించారు. కష్టకాలంలో తోడున్న జగనన్నను గెలిపించుకోవాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో 11, 30వ వార్డుల నుంచి 105 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరందరికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల రూపంలో డబ్బులు వేస్తుంటే చంద్రబాబునాయుడు మాత్రం డబ్బులు ఇస్తుంటే మరో శ్రీలంక అవుతుందన్నారు. కాని ఈరోజు అంతకన్నా ఎక్కువ ఇస్తామని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నాడు జగన్‌మోహన్‌రెడ్డి పాలన బాగలేదని.. నేడు బాగుందని మెచ్చుకుంటున్నట్లే కదా అన్నారు. చంద్రబాబు రాజకీయాల కోసం కులం, మతాలను అడ్డం పెట్టుకుని ప్రజలను మభ్యపెడుతూ అభివృద్ధి చేయలేదన్నారు. కాని జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక కులాలు, మతాలు ఎక్కడైనా చూశారా.. అర్హత ఉందా లేదా అన్నది పరిశీలించి సంక్షేమ పథకాలు అందించారని కొనియాడారు. మీకు మంచి జరిగింటేనే ఓటు వేయండి అని చెప్పిన ఏకైక నాయకుడు జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. అలా చెప్పాలంటే ఎంత ధైర్యం ఉండాలి, ప్రజలకు మేలు చేసింటేనే అంత ధైర్యంగా చెప్పగలరన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉంటేనే జనం బాగుపడతారని తెలిపారు. కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ అత్తర్ జిలాన్‌బాషా, 30వ వార్డు కౌన్సిలర్ రమాదేవి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కోటిరెడ్డి బాలిరెడ్డి, వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అమర్‌నాథ్‌రెడ్డి, కౌన్సిలర్లు గోరకాటి పురుషోత్తంరెడ్డి, నాయకులు బడన్నపల్లి కేశవరెడ్డి, కుండా మీనాక్షయ్య, తీర్థాల రమణ, కత్తె పెద్దన్న, చెలిమి పెద్దన్న, ఉడుముల రాము, బైముతక రమణ, స్టోర్ డీలర్ల సంఘం రాష్ట్ర నాయకులు పరంధామరెడ్డి, సభ్యులు వెంకటరమణ, నరసింహులు పాల్గొన్నారు.

అభివృద్ధి అంటే కేతిరెడ్డి అని చెప్పుకోవాలి..

ధర్మవరంలో అభివృద్ధి అంటే కేతిరెడ్డి అని చెప్పుకోవాలి. ఎంతో మంది ఎమ్మెల్యేలు వస్తుంటారు.. పోతుంటారు. కాని ధర్మవరంలో ఇప్పటి వరకు 5 వేల కోట్లతో అభివృద్ధి చేసినట్లు ఎమ్మెల్యే కేతిరెడ్డి తెలిపారు. ఆసుపత్రులు, బ్రిడ్జిలు, రోడ్లు, తాగునీరు ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని కేతిరెడ్డి చేసిన అభివృద్ధే అని భవిష్యత్తు తరాలు చెప్పుకునేలా చేశానని పేర్కొన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అమర్‌నాథ్‌రెడ్డి గజమాలతో సత్కరించారు.

టీడీపి నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

ముదిగుబ్బ: ముదిగుబ్బ టౌన్‌కు చెందిన పలువురు టీడీపీ, బీజేపీకి చెందిన నాయకులు శనివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నివాసంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వీరికి కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సాకే వెంకటేష్, చంద్రరాజు, అక్కులప్ప, రామక్రిష్ణ, నరసింహులు, రవి, సుజాత, దుర్గ, రాధ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, కిరణ్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూటమి కుట్రలను తిప్పికొడదాం



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

- ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి

ముదిగుబ్బ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కోలేక కలిసి వస్తున్న కూటమిని చిత్తుగా ఓడిద్దాం. చంద్రబాబు కుట్రలను తిప్పికొడదామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఒలిమిచెర్లోపల్లిలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బాణా సంచా పేల్చి ఎమ్మెల్యేకు పూలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. చంద్రబాబు పాలన, జగన్ మోహన్‌రెడ్డి పాలనను ప్రతి ఒక్కరూ గమనించి అభివృద్ధి, సంక్షేమం అందించే నాయకుడికి పట్టం కట్టాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ప్రజలకు గుర్తుండిపోయే పథకం ఒక్కటి కూడా లేదన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో ఉచిత విద్యుత్‌తో పాటు ఫీజు రియంబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ పథకాలు ప్రజలకు నేటికి గుర్తుండిపోయే పథకాలన్నారు. ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉదన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి నారాయణరెడ్డి, మండల కన్వీనర్ సీపీ నారాయణరెడ్డి, సర్పంచ్ ప్రసన్న వేణుగోపాల్, ఎంపీటీసీ ఓబులమ్మ, ఉప సర్పంచ్ బాదులప్ప, నాయకులు రవీంద్ర, రాము, రాజు, లక్ష్మీనారాయణ, రామచంద్ర, శంకర్, శ్రీనివాసులు, యర్రాయప్ప, బయప్ప, రమేష్, ఓబిలేసు, లక్ష్మీనారాయణ, ఓబిలేశ్వరయ్య, భాస్కర్‌రెడ్డి, నారాయణప్ప, హరీష్, శంకర్‌రెడ్డి, చిన్న నారాయణరెడ్డి, నారాయణ స్వామి, శ్రీరాములు, వెంకటేష్, నారాయణ, వెంకటరామయ్య, చెన్నారెడ్డి, గంగాధర్, అనిల్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



వలంటీర్ కుమారులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి అర్బన్: పెడపల్లి చిన్నతండాలో ఇటీవల టీడీపీ అరాచకాలతో మానసిక క్షోభ గురై మృతి చెందిన వలంటీర్ చంద్రానాయక్ కుటుంబాన్ని శనివారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పరామర్శించారు. ఆయన కుమారులను ఆదుకుంటానని హామీ ఇచ్చారు. కొంత ఆర్థికసాయం అందజేశారు. కొట్లపల్లికి చెందిన పార్టీ సీనియర్ నేత కేసీ వెంకటరెడ్డి భార్య వెంకటలక్ష్మమ్మ శనివారం తెల్లవారుజామున మృతి చెందడంతో ఆమెమృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ రంగన్న, కో ఆప్షన్ మెంబర్ మాబుసాహెబ్, సర్పంచ్ కుళ్లాయిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ గంగాద్రి, నాయకులు వెంకటరెడ్డి, సతీష్‌రెడ్డి, తిరుపాల్‌నాయక్, ఆనంద్‌నాయక్ తదితరులు ఉన్నారు.

బాధితుడికి ఆర్థిక చేయూత



కె.వెంకటరమణ కుటుంబ సభ్యుడికి నగదు అందిస్తున్న డాక్టర్ బత్తల హరిప్రసాద్

ఎన్పీకుంట: మండలంలోని గొకనపేటకు చెందిన కె.వెంకటరమణకు వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తల హరిప్రసాద్ శనివారం ఆర్థిక సాయం అందించాడు. విషయాన్ని సర్పంచ్ రామాంజులురెడ్డి, బాధితుడి కుటుంబ సభ్యులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు.

మైనార్టీలంతా జగనన్న పక్షమే



ఫ్యాను గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న మక్బూల్ అహ్మద్

- ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్

తలుపుల : మహనేత వైఎస్సార్ హయాంలో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించారు.. జగనన్న మైనార్టీలకు ఏడు ఎమ్మెల్యే సీట్లు కేటాయించి, ముస్లిం మైనార్టీల పక్షమేనని నిరూపించారని ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ కోరారు. మండలంలోని పాలతవాండ్లపల్లి, పంచాయతీ, నూతనకాల్వ పంచాయతీలోని గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ పూల శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షుడు బత్తల హరిప్రసాద్‌తో కలిసి శనివారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. నాయినివారిపల్లి గ్రామస్తులు నాయకులను ఘనంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం వైఎస్సార్‌సీపీ పనిచేస్తోందన్నారు. టీడీపీ ప్రజల పక్షం కాకుండా, సొంత పార్టీ ప్రజాప్రతినిధుల పక్షమన్నారు. ముఖ్యమంత్రి హోదాలో జగనన్న రోడ్ షోలు, బహిరంగ సభలు, సమావేశాల తర్వాత ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి, వారి బాగోగులు తెలుసుకుంటున్నారన్నారు. సినీ నటుడు బాలకృష్ణ అభిమాని సెల్ఫీఫొటో తీయనీయలేదని, అధికారంలో ఉంటే అభిమానులు, ప్రజలను తంతాడేమోనని అన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ పయాజ్ అహ్మద్, ఎంపీపీ రఫీనాయక్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి, సేవాదళ్ జోనల్ ఇన్‌చార్జ్ డీకేబాబు, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సూర్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజశేఖర్‌రెడ్డి, మల్లినాయుడు, సర్పంచ్‌లు లక్ష్మీదేవి, షేక్షావలి, కొండారెడ్డి, వెంకటనారాయణ, పెద్దినాయుడు, నాయకులు వివేకానందరెడ్డి, సురేంద్ర, మాజీ టెంపుల్ చైర్మన్ గోపాలక్రిష్ణ, రసూల్, అర్షుల్లా, మాలిక్ పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు పట్టం కట్టండి



ప్రచారం నిర్వహిస్తున్న దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి

పుట్టపర్తి: సంక్షేమ పాలనకు పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆయన బుక్కపట్నం మండలం సిద్దరాంపురం, సిద్దరాంపురం ఎస్సీ కాలనీలో శనివారం ప్రచారం నిర్వహించారు. సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే రెండో సారీ జగన్‌ను సీఎంగా చేసుకుందామని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కేశప్ప, సర్పంచ్ రమణయ్య, మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, స్థానిక నాయకులు పుల్లారెడ్డి, వెంకటరెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు మాధవరెడ్డి, నాగేందర్‌రెడ్డి, నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు చెన్నారెడ్డి, మల్లేష్, వేణుగోపాల్ రెడ్డి, ఎస్సీ కాలనీకి చెందిన కేశప్ప బ్రహ్మానందరెడ్డి, నేలకోటప్ప, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

పుట్టపర్తి: బుక్కపట్నం మండలం కొత్తకోట పంచాయతీ, కొత్తచెరువు మండలం కేశాపురంలో ఆదివారంఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఉదయం కొత్తకోటలో, సాయంత్రం కేశాపురంలో ప్రచారం ఉంటుందని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి.

పేకాట రాయుళ్ల అరెస్ట్

తనకల్లు: ఉస్తినిపల్లి సమీపంలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ ధరణీబాబు శనివారం తెలిపారు. వారి నుంచి రూ. 11,420 నగదు స్వాధీనం చేసుకున్నారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి



నల్లమాడలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

నల్లమాడ: రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం జగనన్నతోనే సాధ్యమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పాతబస్తీ, హరిజనవాడ, పోలీస్ స్టేషన్ వీధి, సత్యమ్మ కూడలి, బీఎస్ఎన్ఎల్ టవర్ వీధి, పాత మార్కెట్ వీధిలో శనివారం ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యేగా తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు.

2025 ఆఖరుకు పుట్టపర్తికి కృష్ణా జలాలు

నియోజకవర్గంలోని 193 చెరువులను కృష్ణా జలాలతో నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలన్నదే తన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందులో భాగంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సహకారంతో ఇప్పటికే రూ.864 కోట్లతో పనులు ప్రారంభించామన్నారు. 2025 డిసెంబర్ ఆఖరుకు ఈ ప్రాజెక్టు పనులన్నీ పూర్తీ చేసి 193 చెరువులను కృష్ణా జలాలతో నింపే కార్యక్రమానికి జగనన్న చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, ఎన్‌హెచ్ 342 రహదారుల నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు మరింత సౌకర్యంగా ఉంటుందన్నారు.

గ్రాఫిక్స్ చూపించి మాయ చేస్తున్న చంద్రబాబు

చంద్రబాబు హయాంలో ఏ అభివృద్ధి జరగకపోయినా గ్రాఫిక్స్ చూపించి ప్రజలను మోసం చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు. అనంతపురం నుంచి అమరావతి వరకు జాతీయ రహదారి నిర్మిస్తామని కనీసం భూ సేకరణ కూడా పూర్తీ చేయలేకపోయిన చేతగాని దద్దమ్మ చంద్రబాబు అన్నారు. సినిమాలకు తప్ప రాజకీయాలకు పవన్ కళ్యాణ్ పనికిరాడని ఎద్దేవా చేశారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హత ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ యువనేత టీడీ క్రిష్ణసుమన్‌రెడ్డి, ఎస్టీ విభాగం రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ దుంగావత్ రమేష్‌నాయక్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టీడీ కేశవరెడ్డి, సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షుడు బీఆర్ కేశప్ప, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పొరకల రమణ, ఎంపీపీ దుంగావత్ సునీతాబాయి, మండల కన్వీనర్ కే. సూర్యనారాయణ, మాజీ కన్వీనర్ పొరకల రామాంజనేయులు, పట్టణ కన్వీనర్ గోవిందరెడ్డి, నాయకులు దుద్దుకుంట వెంకటరెడ్డి, కుళ్లాయినాయక్, అంజినాయక్, సాంబశివారెడ్డి, మోదీనమ్మ, రఫీ, లక్ష్మినారాయణ, షబ్బీర్, రవీ, శ్రీరాములు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి



రెడ్డివారిపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

గాండ్లపెంట: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరో సారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకోవాల్సిన అవసరం ఉందని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు 'గడప గడపకూ' వెళ్లి ఓటర్లను కోరారు. శనివారం సామాలగొంది పంచాయతీ రెడ్డివారిపల్లి, బండమీదపల్లి, బయ్యారెడ్డిపల్లి, దళితవాడ, సింగానివారిపల్లి గ్రామాల్లో మండల ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు కదిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్, హిందూపురం పార్లమెంటు అభ్యర్థి బోయ శాంతమ్మల 'ఫ్యాన్' గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో ఎంపీపీ తాతం జగన్మోహన్, కన్వీనర్ గజ్జలరవీంద్రారెడ్డి, జడ్పీకోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, మాజీ జడ్పీటీసీ భాస్కరరెడ్డి, రాష్ట్రబీసీ సెల్ ఉపాధ్యక్షుడు జక్కల నరసింహాగౌడ్, రైతు సంఘం నాయకులు సూర్యనారాయణరెడ్డి, ట్రేడ్‌యూనియన్ నాయకుడు క్రిష్టారెడ్డి, ఆర్డీకే మండల అధ్యక్షుడు శంకర్‌నాయక్, జేసీఎస్ కనీ్వనర్ పోరెడ్డిచంద్రశేఖరరెడ్డి, మాజీ కన్వీనర్ దామోదర్‌రెడ్డి, రామాంజులరెడ్డి, మాజీ డైరెక్టర్‌లు పురుషోత్తం రెడ్డి, ఫారుక్, ఇక్బాల్, మాజీ సర్పంచ్‌లు గంగాద్రి, గంగాధర, స్థానిక నాయకులు అమృతనాయుడు, చంద్రశేఖరనాయుడు, రమణ, అంజనేయులు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగించుకుందాం



కిషన్‌రెడ్డితో కలిసి ప్రచారం చేస్తున్న మహిళలు

ఓడీచెరువు: అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని కొనసాగించుకుందామని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తనయుడు దుద్దుకుంట కిషన్ రెడ్డి ప్రజలను కోరారు. శనివారం పెద్దగుట్లపల్లి, మలకవారిపల్లి, సున్నంపల్లిలో ఇంటింటా ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షామీర్‌బాషా, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి , మండల కన్వీనర్ రాజు నాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, బూత్ లెవెల్ మేనేజర్ గోవర్దన్ రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి అశ్వర్థరెడ్డి, డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట రంగారెడ్డి, యూత్ కన్వీనర్ హరినాథరెడ్డి, సున్నంపల్లి ఎంపీటీసీ గంగులప్ప, సర్పంచు జగన్‌మోహన్ చౌదరి, సీనియర్ నాయకులు పురుషోత్తమ రెడ్డి, రఘు, హనుమంత రెడ్డి, మునిరెడ్డి, కుర్లి రంగారెడ్డి, నరేష్ రెడ్డి, వీరాంజినేయులు పాల్గొన్నారు.

నేడు ఎన్నికల ప్రచారం

గాండ్లపెంట: మలమీదపల్లి పంచాయతీ సామచేనుబైలు గ్రామం నుంచి ఆదివారం ఉదయం 6 గంటల నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజ్జుల రవీంద్రారెడ్డి, వైఎస్ ఎంపీపీ భారతి ప్రతాపరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రచారంలో మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీపీ, ఎంపీటీసీలు, పార్టీ అభిమానులు హాజరు కావాలని కోరారు.

ఆకుల రఘురామయ్యకు ఫెర్రర్ పురస్కారం

అనంతపురం కల్చరల్: దళిత హక్కుల పరిరక్షణ సమితి, శ్రీ సత్యసాయి జిల్లా రచయితల సంఘం బహుజన కవుల జాతర నిర్వహిస్తోంది. ఇందులో మహనీయుల పేరిట వివిధ జిల్లాల కవులకు అందిస్తున్న కవితా పురస్కారాల్లో అనంత వాసి ఆకుల రఘురామయ్యను ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ స్మారక పురస్కారానికి ఎంపిక చేశారు. అదేవిధంగా రొద్ద సురేంద్ర (తిరుపతి)కు డాక్టర్ అంబేడ్కర్ స్మారక సాహితీ పురస్కారం, హైదరాబాద్‌కు చెందిన రమారత్నమాలకు డాక్టర్ జగజ్జీవన్ రామ్ స్మారక పురస్కారం, పల్నాడుకు చెందిన హనుమంతరావుకు మహాత్మా జ్యోతిరావు పూలే పురస్కారం, కదిరికి చెందిన బాబా ఫక్రుద్దీన్‌ను సామ్రాట్ అశోక చక్రవర్తి స్మారక పురస్కారాలకు ఎంపిక చేశారు. వీరందరికీ ఈనెల 14న మడకశిరలోని అంబేడ్కర్ సర్కిల్ మున్సిపల్ కాంప్లెక్స్ సమీపంలో జరిగే పురస్కార ప్రదానోత్సవంలో ప్రముఖుల చేతుల మీదుగా అవార్డుతో పాటూ నగదు బహుమతులు అందజేస్తామని జిరసం ప్రతినిధులు తెలిపారు.